టర్కీలో తిరుగుబాటు పరిణామం ఆకస్మిక మైందికాదు

అమెరికా బండయిన మెండెరెస్ అక్రమ విధానాలే కారణం

[టర్కీ మాజీప్రధాని మెండెరెస్ అమెరికాకు బంటుగా వ్యవహరించి, గత పది సంవత్సరాలుగా పరిపాలన కొనసాగించాడు. ఆయన దేశీయ విదేశీయ విధానాలు ప్రజల ఆగ్రహానికి గురైనవి

చివరకు ప్రజల ఆగ్రహాన్ని తన నిర్బంధ విధానం ద్వారా అణచాలని ప్రయత్నించిన మెండెరెస్ ప్రభుత్వాన్ని సైనికోద్యోగులు కూలద్రోశారు. సైనికోద్యోగాధికారి గూర్సెల్ అధికారాన్ని కైవసం చేసుకోవడానికిగల పరిస్థితు లేమిటో, 'న్యూటైమ్స్' పత్రికలోని ఈవ్యాసంలో వి వెరెమ్నిన్ వివరిస్తారు]

అత్యవసర పరిస్థితుల్లో తప్పించుకు పారిపోవడానికి వీలైన తరితర కీలక విమాన మార్గాలన్నిటిలో, ఎస్కీషైర్ - కకాయాలోర్డు కీలకమైన మార్గమే. మే 27 వ తారీఖున ఆ రోడ్డు విమాన రాక్షసుడి పట్ట ఒక విమానం దిగింది. ఆ విమానంనుండి రోడ్డిపుంది ఉద్యోగులు దిగారు. తుపాకులు పోతూన్న మోటారుకారు నొకదాన్ని వారు పి, అందుకున్న ప్రయాణీకులను అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన వారే టర్కీప్రధాని మెండెరెస్, ఆర్థికమంత్రి హాల్‌ఖాన్ వారిని అంతా సైనిక అకాడమీకి తీసుకు వెళ్లారు. అక్కడ టర్కీ అధ్యక్షుడు సెలాల్ బాయార్, తదితర మంత్రులూ సైనిక అకాడమీలో బందీలుగా ఉన్నారు. ఆ అకాడమీ వారికి కారాగారమైంది

తిరుగుబాటు తుదిచర్య ఆకస్మికంగా జరిగింది. ఇస్తాంబుల్ టర్కీలో అధికారం జాతీయోద్యోగ సంఘం చేతుల్లో ఉంది. సంఘంలో 68 సీనియర్ సైనికోద్యోగులున్నారు. వారికి నాయకుడు జనరల్ సెమెల్ గూర్సెల్. ఆ మరుసటిరోజున, గూర్సెల్ ప్రధాన మంత్రిగానూ, సాయుధసైనికశక్తికి సైనికాధిపతిగానూ ఒక శాశ్వతాధికార ప్రభుత్వం ఏర్పడింది.

ఇంచుమించు ఈతిరుగు బాటులో రక్తపాతం లేదు, ఏ అడ్డూలేదు. మెండెరెస్ తరఫున అతనిప్రభుత్వం తరఫున నాయన్న వారెవరూ నిలబడలేదు. మెండెరెస్ ఆంతరంగిక, విదేశీ విధానాలపై ప్రజలకుకల్గిన తీవ్రఆగ్రహం, కొద్దిరోజుల ప్రశాంతత తర్వాత ఒక్కసారి పెల్లు బికింది.

మెండెరెస్ అమెరికా బంటు

మెండెరెస్ విదేశాంగ విధానం ప్రతి అంశమూ, అమెరికా దురాక్రమణ పథకాలకనుగుణంచే రూపొందింపబడింది. అమెరికా సాగించిన ఏ దురాక్రమణ కార్యంలోనూ టర్కీ చురుకైన భాగస్వామి కాకుండాలేదు. మెండెరెస్ అవలంబించిన విదేశాంగ విధానంలో కొన్ని ముఖ్యాంశాలిని 1950 అమెరికా దురాక్రమణ దార్లకు సహకరించేందుకు, పార్లమెంటు ఆమోదం లేకుండా టర్కీ సైనికదళాన్ని కొరియా పంపుట 1952 టర్కీ 'నాటో' సైనికకూటమిలో చేరుట 1955 పాకిస్తాన్, ఇరాక్ దేశాలతో ద్వైపక్ష సైనిక ఒడంబడికలు చేసుకొనుట, బాగ్దాద్ సంధిలో (ఇప్పుడు 'సెంటో' గా మారింది) టర్కీ భాగస్వామి కావడం 1959 మార్చి టర్కీభూభాగంలో అమెరికా మిసైల్ స్థావరాల నెలకొల్పేందుకై అవకాశాన్నిస్తూ అమెరికాతో ద్వైపక్ష సైనిక ఒడంబడిక చేసుకొనుట

దీనికితోడు, సోవియట్ భూభాగం పైగూఢచారి విమానాలను పంపేందుకు అమెరికావారు టర్కీ విమాన స్థావరాలను ఉపయోగించుకొనుట

మెండెరెస్ తప్పుడు పాలన

అంతేకాదు, టర్కీ జాతీయ బడ్జెట్టులో సుమారు 55 శాతంగల వివరిత ఖర్చులతో కూడిన, పెద్దసైన్యాన్ని "నాటో"లో అట్టిపెట్టడం మెండెరెస్ గావించిన పరిపాలనలో, సైనికావసరాలకై ఖర్చుపెట్టింది ఒక వెయ్యి 2 వందల కోట్ల లైర్లు (480 కోట్లడాలర్లు) ఆర్థికస్తోమతులేని టర్కీకి ఆఖర్చు భరించకానిది అమెరికానుండి వచ్చిన కొంతి సొమ్ములో ఎక్కువభాగం అమెరికా దురాక్రమణకు స్థావరంగా టర్కీని తయారుచేసినందుకు వినియోగించబడింది

అమెరికా ఆర్థికసహాయం కొద్దికొద్దిగా లభించింది మెండెరెస్, బాయార్ మొదలైనవారు "టర్కీని చిన్న అమెరికాగా మారుస్తావని" పత్రికల ఉపన్యాసాలిచ్చిన, ఇస్తాంబుల్ నగరం, మధ్య ప్రాంతంలో అమెరికన్ సరకులమ్మే అనేక దుకాణాలున్నాయి. అమెరికాలో 1942 సంవత్సరంలో, కోసిన మాంసాన్ని, రెండు సంవత్సరాల క్రితం టర్కీ ప్రధాన నగరంలో అమ్మకానికి పెట్టారు 1954 సంవత్సరంలో, అమెరికా బాంబుదాడిని జున్నూనూ టర్కీకి సరఫరా చేయడం ప్రారంభించింది

పార్లమెంటు డిప్యూటీ సెలికుసోలే, గత సంవత్సరం 'ఈనెస్' అనేపత్రికలో, "జున్ను యించుమించు అంతా పాడైపోయిందని, ఉపయోగానికి పనికి రాదని" వ్రాశాడు.

ఆహార కొరత మూలంగా విపరీతమైన ధరలు పెరిగాయి. టర్కీకరెన్సీ విలువ కార్యాలయం ప్రకారం, 1950 సంవత్సరంనుండి 1959 జూన్ నెల వరకూ, జీవన వ్యయం పెరుగుదల 5 సంవత్సరాల పొయింట్లు జేతనాలూ, జీతాలూ పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది

ప్రభుత్వం పెంపుదల కార్యక్రమాన్ని ఖండించిన అవరణలో పెట్టి దోషనం ఈక్రింది లెక్కలను బట్టి తెలుసుకోవచ్చు పార్లమెంటు సభ్యుల నెలజీతం (వారిలో చాలామంది భూస్వాములూ, పారిశ్రామికవేత్తలూ, వ్యాపారులూ) 1150 లైర్లనుండి 2 వేల లైర్లకు పెంచారు 1959 మార్చినెలలో మరోసారి జీతాలను పెంచడం జరిగింది పార్లమెంటు సభ్యుల జీతాలు 4750 లైర్లకు పెంచబడ్డాయి. వారి కార్మికులూ, ఇటుకనిపనివారులూ, మరికొన్ని తరగతులవారికి 20 శాతంవేతనాలు పెంచబడ్డాయి. వారి వేతనాలు 8 వందలనుండి 6 వందల లైర్లవరకూ వివిధ గ్రేడులుగా ఉన్నాయి. పట్టణాల్లో కొండరీ స్కూలు ఉపాధ్యాయులకు నెలకు 5 వందలలైర్లు, గ్రామీణ పాఠశాలల్లో 150 లైర్లు చెల్లించబడింది. సుమారు సభ్యులందరూ పిటుబాటికి కనీస జీతపు వ్యత్యాసం 3 నెలలూ, 2 నెల 5 వందల లైర్ల మధ్య ఉంటుందని అంచనా వేయబడింది

ఇస్తాంబుల్‌లో ఆసియాభాగపు ప్రాంతానికి నేను వెళ్ళినప్పుడల్లా, చింకి గుడ్డలతో, ఖుజాలపై సంచులు వేసుకుంటూ గుంపులు గుంపులుగా పోయే పురుషులనూ, స్త్రీలనూ, పిల్లలనూ నేను చూచాను. వీరంతా నిర్భాగ్యులైన రైతులు పనికోసం, ఎటువంటి పనులుసాగుతే దొరికితే చాలనన్న ఆశతో వారంతా యిక్కడికివచ్చారు. గత అయిదు సంవత్సరాల్లోనూ, 4 లక్షల 10 వేలమంది రైతు కుటుంబాలు వ్యవసాయం వదలివేసి, నగరాల్లో ఉద్యోగం కొదుకోవలసిన దుస్థితి ఏర్పడింది. నేడు టర్కీలో ఉద్యోగమన్నది చాలా దుర్లభం. ముడిసరుకులూ, యంత్ర విడుగుతులూ తీవ్రంగా తగ్గించి వేయడంతో ఇట్టులు, కన, పొగాకు, గ్లాసు, రబ్బరు, పనుములుత్పత్తి తగ్గిపోయింది. అంటే యీ పరిస్థితిమూలంగా టర్కీలో మరింత నిరుద్యోగమన్నమాట. ఇస్తాంబుల్‌లో నూటికి 60 మంది లోపు కార్మికులు పనిలేకుండా నిరుద్యోగులుగా ఉన్నారని ఇస్తాంబుల్ పత్రిక 'ఏనిసవాహ్' గత సంవత్సరం జూన్ మాసంలో వ్రాసింది. అటు రైతుకు దుస్థితి, ఈ నిర్భాగ్యులైరైతులకు దొరికే మరోగొప్ప ఉద్యోగమేదైనా కాస్తాలిశంగా దొరికితే వీధులు శుభ్రపర్చడం చాలామంది మట్టిపై ఆధారపడవలసి వచ్చింది.

ఈ విధమైన ఆర్థిక అననుకూల పరిస్థితులవలన, ముఖ్యంగా కార్మిక వర్గజనాభాలో విపరీత అసంతృప్తి పెరిగింది.

ప్రభుత్వ నిర్బంధ విధానం

సమ్మెలు అధికారయుతంగా నిషేధించబడ్డాయి. కాని, కైదుశిక్షలూ, కక్ష సాధింపు విధాన దెబ్బలూ అన్నప్పటికీ కార్మికులు సమ్మెకు దిగారు. 1952 సంవత్సరంలో, ఇస్తాంబుల్‌లో సిర్కెసి నాకాశ్రమంలో పెద్ద ఎత్తున సమ్మె జరిగింది. 1954, 55 సంవత్సరాల్లో ఇజ్మీర్ రేవుల్లో పనులాగిపోయాయి. 1958 పెప్రైంబరు మాసంలో, ఇస్తాంబుల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అధిక ధరలకు, వస్తువుల కొరతకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఒకటి రెండు పోలీసులు చనిపోయారు. ఇస్తాంబుల్ పత్రిక "ఇస్తాంబుల్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇస్తాంబుల్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు" అని వ్రాశారు. ఇస్తాంబుల్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది

మెండెరెస్ ప్రభుత్వ మనుసరిస్తూన్న "అట్లాంటిక్ విధాన" లక్షణాల్లో కొన్ని మాత్రమే యివి

ఏప్రిల్‌లో ప్రజాప్రదర్శనలూ, విద్యార్థుల ప్రదర్శనలూ జరిగాయి. పోలీసు లాయుధాలూ, తుపాకీగుండ్లూ యువకులను 'మెండెరెస్ గాలిమాయి యిస్తాలని' దీమాండు చేయకుండా నిరోధించలేక పోయినవి మార్షల్ లా ప్రకటించిన తర్వాత కూడా, ప్రదర్శనలు సెలంతాసాగినాయి.

ప్రదర్శకుల్లో సైనికోద్యోగులుచాలమంది ఉన్నారంటే, సైన్యంలో ప్రభుత్వ వ్యతిరేక భావం ఎంతీవ్రంగా ఉందో తెలుస్తుంది

మే 6 వ తారీఖున ఉద్రిక్తత పెరిగింది. అధికారు పదాతి సైన్యాధిపతిగా ఉన్న గూర్సెల్ ప్రభుత్వ విధానాలకు వర్యలకూ నిరసనగా రాజీనామా చేశాడు. అకస్మాత్తుగా ప్రభుత్వం సైనిక వైద్యశాలలో విద్యార్థులను అరెస్టు చేసింది. మే 21వ తారీఖున వెయ్యిమంది కేడెట్లు రాజధాని నగరంలో ప్రదర్శనలు జరిపారు. ఆ ప్రదర్శనల్లో సైనిక శిక్షణ అధ్యాపకులు, జూనియర్ లెఫ్టినెంట్ పదవుల్లో ఉన్నవారు మొదలుకొని, సీనియర్ లెఫ్టినెంటు పదవుల్లో వున్నవారే ఉన్నారు. అరెస్టుచేసిన సైనికోద్యోగులను విడిచి పెట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండు చేశారు. ప్రదర్శకులకు ప్రజల హర్షాతిరేకాలు తెల్పారు. "సైన్యం చిరకాలం జర్నల్లాలి", టర్కీ యువకులు చిరకాలం వర్థిల్లాలి" "కమల్ అటా టర్కీ విధానాలకు మేమంతట్టుబడిఉంటాం" అన్న నినాదాలిచ్చారట్లాడు.

అది జరిగిన వారం తదనంతరం మెండెరెస్ ప్రభుత్వం కూలద్రోయబడింది

తిరుగుబాటు పరిణామం ఆకస్మింగాదు.

ఆ పరిణామం ఆకస్మికమైందేమీ కాదు లేదా, అమెరికా పత్రికలు వ్యాఖ్యానించినట్లు "మెండెరెస్‌కుసంభవించినవిషాదకర సంఘటన" కాదు. ఆపరిణామంఒక 'వ్యక్తి' పతనంకాదు, ఒక రాజకీయ భావం పతనం, అమెరికా సామ్రాజ్యవాదానికి సంపూర్ణంగా లొంగిఉండే ఒక ప్రభుత్వ పతనం

బహుశా మెండెరెస్ అమెరికా కర్యంతవిశ్వాసపాత్రుల్లో ఒకరై ఉండవచ్చు. ఆయన టర్కీ జాతీయ ప్రయోజనాలకూ, ప్రజల ముఖ్యాభిప్రాయాలకూ ద్రోహంచేశాడు. ఆ విధానం వలన టర్కీలో సర్వే సర్వత్రా ఆయనపై ద్వేషం ప్రబలింది. ఆయన కెక్కడా బలం లభించలేదు

ఇక ఆయనకు మిగిలిన ఆశల్లా అమెరికాయే. "పరోక్ష దురాక్రమణ" జరిగినప్పుడు కూడ అమెరికా తనను రక్షించే టటువంటి ద్వైపక్ష సైనిక సంధి అమెరికాతో ఆయన చేసుకున్నాడు కాని ఆయనను రక్షించడానికి అమెరికా సన్నంగా ఏమీ చేయలేకపోయింది

అమెరికా సామ్రాజ్యవాద కూటమికి తదితర శేషాలుగారి ఆశ చవలకు టర్కీ మాజీ ప్రధాని జీవితం కాకలసినంత మేత అందిస్తోంది

నూతన ప్రభుత్వ విధానాలు

జాతి పిత కమల్ పాషా ఆశయం తమప్రభుత్వానికి మార్గదర్శిగా ఉంటుందని నూతన ప్రభుత్వం ప్రకటించింది "అంతరంగిక శాంతి, ప్రపంచశాంతి" తమ విధానమని ఈ ప్రభుత్వం ప్రకటించింది. అరెస్టు కాబడిన ప్రదర్శకులనూ పార్లమెంటు సభ్యులనూ ఈ ప్రభుత్వం విడిచిపెట్టి, డెమోక్రాటిక్ పార్టీ పార్లమెంటు సభ్యులను మార్షల్ రాచమర్దంలో యూనిట్లకు పంపడానికి ప్రజాసంఘాలు పరిపింది మెండెరెస్, మరి 28 మంది ఉన్నతోద్యోగులను ప్రభుత్వం తన ఆధీనంలో అట్టిపెట్టుకుంది వారిని త్వరలోనే విచారణ చేస్తుంది

పార్లమెంటు రద్దుచేయబడింది అన్ని రాజకీయపార్టీలు నిషేధించబడ్డాయి. తిరుగుబాటు జరిగిన మరు

(మిగతా 4 వ పేజీ)

నిన్న ముష్టివాడు- నేడు చిత్రకారుడు

చైనా యువకుని జీవితం

చైనా సాంస్కృతిక కార్మిక ప్రతినిధుల 6 వేలమంది బ్రహ్మాండమైన హాలులో అసీనులైనారు. వారిలో తెల్లని చొక్కా, లాగూధరించి, ఎండదెబ్బతగిలినట్లున్న ఒక రైతు చిత్రకారుడున్నాడు. సాంస్కృతిక, విద్యా స్త్రీ, ప్రజారోగ్యం, క్రీడారంగాల్లో ప్రముఖ కార్యకర్తలు, గతంలో సాధించిన విజయాలను సమీక్షించి, భవిష్యత్తులో మరికొన్ని విజయాలను సాధించుటకు ప్రతిన తీసుకునేందుకు సమావేశమయ్యారు

ఎడమ కాలిలో తుపాకి గుండు దెబ్బ తగిలిన మూలంగా కొంచెంగా కుంటుకుంటూ అతడు నడిచాడు. భుజానికిమించి తన కుడిచెయ్యి వరకూ పైకి తకడు. అతని ఎదురుగా ఇప్పటికీ ఎక్కడో ఒక తుపాకి గుండు మిలిగిపోయింది. అతని నేత్రాలు మోహపూరితమైనవి. అతని వయస్సు 56 సంవత్సరాలు - యుద్ధంలో అతడు 9 సార్లు గాయపడ్డాడు. అతడు 1949 సంవత్సరంలో ప్రజా విముక్తి సైన్యం నుండి డిస్‌ఛార్జి చేయబడ్డాడు

1937 సంవత్సరంలో అతడొక ప్రజా విముక్తి సైనికుడే. చూచింది అప్పటికతనివయసు 13 సంవత్సరాలు. అప్పటి కతని తల్లి ఒక భూస్వామి తక్కాటుకు గురయి చనిపోయింది. అతనికి 17 ఏండ్లు వచ్చేటప్పటికే, జపాను కండయాత్రీకులకు వ్యతిరేకంగా బల్లెంలా తయారయ్యాడు. అతడు (చిత్రకుడు అతని కళాత్మకతా సరే) కట్టి తెచ్చినవారికి బహుమానం యిస్తానని జపాను దురాక్రమణదారులు 1941 సంవత్సరంలో ప్రకటించారు

కానదంతా గత చరిత్ర. ప్రస్తుత సభకు హాజరయ్యేందుకు అద్భుత కళాకుల చిత్రాలను గీయడం ప్రారంభించాడు, కాని చిత్రించిన వ్యక్తిలో ఆ వ్యక్తి పోలికలు తీసుకురావడం అతనికంత సులభంగా రాలేదు. అతడు చిత్రించిన మొదటి చిత్రం, ఆ గ్రామంలో ఒక మహిళ చిత్రం. ఆమె చేస్తూన్న చక్కని వ్యవసాయపు పనికి అభినందనగా ఉండే విధంగా అచిత్రం గీయాలన్నదే అతని ఉద్దేశ్యం. ఆ చిత్రం ఆమెకు సంతృప్తిగల్గించేదానికి బదులు, కోపం తెప్పించింది. మూలాన్ని మరీ ఎక్కువగా గీసినందుకు గ్రామస్థుల అభిప్రాయాలు

పార్టీ స్థానిక కార్యదర్శి మాత్రమే అతనికి హానభూతి మాటలు చెప్పి, 'కళ'ను భాగా పెంపొందించుకునే టంతవరకూ గట్టిగా ప్రయత్నం చేయమని ప్రోత్సహించాడు

అభివృద్ధి చెందడంలో, అతని పని తనం విజయవంతమవడం ప్రారంభమైంది. ఒకసారి చిలకడదుంపల పంటపొరుగుపడితే, అతడు లాంతరు - అద్దాల సెట్టును తీశాడు. ఈ పొరుగు చీడను పోగొట్టేందుకు సత్వరమే చర్య తీసుకోవాలన్న పార్టీపిలుపు నందుకొని వెంటనే కార్యరంగంలో తుడికిన కొంతమంది సహోదరుల నతడు ప్రశంసించాడు.

1951 సంవత్సరాలలో కొంటె సాంస్కృతిక కేంద్రంలో చిత్రకళాభిమానులకు (గ్వల్పకాలశిక్షణకు) అతణ్ణి పార్టీ పంపింది. అక్కడతడు మూలక శిక్షణను పొందాడు. అతడు స్వగ్రామానికి తిరిగివచ్చిన తర్వాత, ఆ ప్రాంతంలో వివిధ పనులను చేయడానికి కొంతమంది రైతు చిత్రకారులను సమీకరించాడు. వారు గావించిన యితర పనులతోపాటు, లాంతరు - అద్దాలను 80 గ్రామాల్లో చూపుతూ, ప్రస్తుత విషయాలపైనా, సమస్యలపైనా వారు చిత్రాలను గీశారు. 1957 సంవత్సరంలో, చైనాలో జరిగిన మితవాద వ్యతిరేకోద్యమంలో, ఆ గ్రామంలో గల ఒక కుటుంబంలో మూడు తరాలవారి జీవితాల్లో గల తేడాలనూ, కొత్తప్రభుత్వం తెచ్చిన మార్పులవలన లాభం పొందిన వారెవరో చూపుతూ వారు చిత్రాలు గీశారు. వారు చేసిన పని ఎంతో మేలుకలుగచేసిందని ఎక్కువగా భావించసాగారు గ్రామాల్లో నున్నం చేసిన గోడలపై వారు గీసిన చిత్రాలతో అలంకరింపబడ్డాయి

మో - హైకష్టపడు స్వభావంగల వాడు పాపర్యమున్న కాడూను తన చుట్టూఉన్న సామాన్య జనమే అతని చిత్రాలకు మూలం కొత్త పంటను నూర్చడానికి గ్రామస్థులు తయారవుతూండగా, ఒక గాడిద నూర్చడానికి ఎదురు తిరుగుతూండగా ఒకసారి మో-హైచూచాడు

"మనధాన్యం ఈ విధంగా నెమ్మదిగా పండుతూంటే, నా గాడిదనమ్మెదేస్తూనే ఉంటుంది" అన్నాడా రైతు. ఈ సంఘటనపై, "ఒక పెద్ద ధాన్యపు చిత్తరువు" అన్న కార్టూన్ గీశాడు మో-హై వ్యవసాయాన్ని యాంత్రీకరణ చేయవలసిన ఆవశ్యకతను ఆ కార్టూన్ చిత్రం చూపుతుంది

మో-హై చిత్రాలు చాలభాగం ప్రచురింపబడ్డాయి. అతని చిత్రాల సంపుటి పత్రికల్లోవచ్చి ఎంతో కాలం కాలేదు. 1958 సంవత్సరంనుండి చైనా చిత్రకారులసంఘం సభ్యుడైనప్పటి నుండి, హువా-చూ ఎన్ - పూ వంటి ప్రముఖ చిత్రకారులు స్నేహపూరిత సలహాలనూ, తోడ్పాటునూ అతనికందించారు. అతడు, తన తుపాకిని ప్రక్కన పెట్టివేసి, అందరకు చక్కటి భవిష్యత్తుకై పోరాడేందుకు తుంచెను చేత బట్టి, చాటురూరం పయనించాడు

మో-హైచిత్రకారునితో ముచ్చటిస్తూన్న కో-మో-హై
(టోపీపెట్టుకున్న వ్యక్తి)

వాంగ్‌చింగ్ హువాన్

యింటికి వచ్చిమేమందు అడిగారు అన్నాడు, జేబులోనుక్తకై చురుగ్గా పొటబడ్డాన్న పదాతి దళాలన్నింటినీ అతడు చెప్పాడు "అతికాదు రెండు రకములైన విప్లవ సైన్యాలు మాత్రమే ఉంటాయని అధ్యక్షుడు మావో



మూడుప్రశాఖల్లోనూ ఉక్కుఉత్పత్తి

విశాలాంధ్ర

స్కెచ్

"పోస్టాఫీసు గుమాస్తా"

అతి కష్టముతో ఓ అరగంట ముందుగా వెళ్ళటాని కనుమతి తీసుకొని రాత్రి పోస్టాఫీసు (ప్రొడిగించిన గంటలు) నుంచి బయటి పరిండాలో కొచ్చిపడ్డాడు మూర్తి. పనాలక్ష్మి ఇంటివేపు, చిటపటలాడి, తాను కళ్ళనీళ్ళ పర్యంతమయ్యేకానీ సైటు పోస్టాఫీసు సూపరింటెండెంటు లాంగ్ లేదు. నిజమే మరి! ఏ పదిహేనో నుండో గుమాస్తాలు పది గంటలు చేసినా తంగనిపనిని తా మారుగురు గుమాస్తాలు కాలంగ్గంటల్లో క్రతిరోజు గాడిదల్లా తేస్తార్నమాట అందులో ఆనాడు ఓ గుమాస్తా తండ్రి చనిపోయాడని సెలవు పెట్టాడు కూడాను మరి మూపరువైనగు పుంటే అయిదుమంది లోను ప్రతిరోజూ నా ఓ అరగంటయినా పనేపు కూర్చున్నా పని నత్రిమంగా సరాలంలో తెముల్తుందో లేదో అని తికమక పడే సమయంలో తాను ఓ అరగంట ముందుగా వెళ్ళాలంటే మరి మూపరి వైపున చిటపటలాడి, శిరశ్చాండాలని స్వభావాలు చేయడంలో ఆశ్చర్యంలేదు పోస్టాఫీసులో అల్లాంటి దని తనకు గూడ బాగా తెలుసు, అయితే తన విషయంలో మట్టుకు, ఓఅరగంట ముందుగా వెళ్ళటాని కనుమతి కుంటి, ఆవ్యాళే పూర్తిగా సెలవు తీసుకోడంలో కూడ తప్పులేదేమో! ముందుగానే ఓ గుమాస్తా సెలవు పెట్టాడనికాని, లేకపోతే, మూర్తికూడ సెలవు తీసుకొని పు దేవాడు ఆశాల్టికి ఈ పుజే ఆరుగురిలో ఒకరోజున ఇద్దరికి పోస్టాఫీసు అధికారులు సెలవివ్వక ఇవ్వలేక కూడాను

అవును! ఇవ్వలేరు!! ఎందుకివ్వలేరు? ఎందు కివ్వగూడదు? ఎంతో అవసరమున్నా దొంగ మెడికల్ సర్టిఫికేటు పంపిలేగాని తనకు సెలవు దొరకదు మరి ఈ పరిస్థితికి కారణ్యలెవరనుకొంటూ తరాంబాలో కొచ్చిన మూర్తికి, ఐయుటు కూడ వర్షం కురుస్తూండడం, అస్వస్థతవాడు, ఆఫీసులో కూర్చుని రిజిస్టర్డ పుత్తరాలు డిస్పాంచింగు చేసుకోటూ కనుకుగురించి ఆమెప్రోద్దుటినుంచి వస్తూంటే ప్రమత్తతవల్ల గురించి సతమతి మవుతూండడం తల్లి తెలిసి రాలేదు ఈ వర్షంలో నడిచి వెళ్ళటం తుదరదు కారణం తాను చేసుకున్న దుస్తులు వర్షంలో తడిసిపోతే, అవి తడుచుకు నాలిగా రేపటిరోజుగా ఆఫీసుకుటూ వుండడు ఓ కుళేళ్ళ పుణ్యా పేరు ఒకటి ఇంటికెళ్ళి పుడికి ఆరవేస్తేగాని పనికి రాని స్థితిలో వున్నాయి కాబట్టి తను మరుసటిరోజు ఆఫీసుకు రావాలంటే తడిగుడ్డతో రావాలన్నమాట రిజ్జా చేసుకు వెళ్లాలంటే కనీసంఏనాలు గడాలో వుండాలి అందులో ఈ వర్షంలో రెట్టింపు కిరాయికాని రిజ్జా కట్టరు తిన చొక్కా జేబులు కడుముకు చూస్తే ఓ మూలో ఓ నయాపైసా తగిలింది అరగంట ముందుగా వెళ్ళాలనుకొని కాకా అరచాటుపడి, మూపరువైజరు కోపానికి గురై అనుమతి సంపాదించుకున్నా, క్రతం పెద్దా సుఖం దిక్కని తీరింది మూర్తి సంగతి, ఆలాగని తిరిగి పనిలోకెళ్ళిపోతే! వెళ్లలేనసుకున్నాడు

దిగా పండుతూంటే, నా గాడిదనమ్మెదేస్తూనే ఉంటుంది" అన్నాడా రైతు. ఈ సంఘటనపై, "ఒక పెద్ద ధాన్యపు చిత్తరువు" అన్న కార్టూన్ గీశాడు మో-హై వ్యవసాయాన్ని యాంత్రీకరణ చేయవలసిన ఆవశ్యకతను ఆ కార్టూన్ చిత్రం చూపుతుంది

మో-హై చిత్రాలు చాలభాగం ప్రచురింపబడ్డాయి. అతని చిత్రాల సంపుటి పత్రికల్లోవచ్చి ఎంతో కాలం కాలేదు. 1958 సంవత్సరంనుండి చైనా చిత్రకారులసంఘం సభ్యుడైనప్పటి నుండి, హువా-చూ ఎన్ - పూ వంటి ప్రముఖ చిత్రకారులు స్నేహపూరిత సలహాలనూ, తోడ్పాటునూ అతనికందించారు. అతడు, తన తుపాకిని ప్రక్కన పెట్టివేసి, అందరకు చక్కటి భవిష్యత్తుకై పోరాడేందుకు తుంచెను చేతబట్టి, చాటురూరం పయనించాడు

వర్షంలో తడుస్తూ వెళ్తూన్నాడు మరి ఆ కార్లుగలవారెవరో అవసరమున్నా లేకున్నా కార్లున్నాయి కనుక కార్లలో వెళ్తున్నారు ఉన్న వాళ్ళన్నీ వున్నాయి లేనివాళ్ళకేవీలేవు డబ్బులవాళ్ళు కడుపునిండ మృష్టాన్నాలు భుజించి, విలువగల వస్త్రాలు ధరించటానికి డబ్బుండడమేకాక, బ్రాందీలు త్రాగి బృధాదేహదానికి డబ్బుంది తనలాంటి వాళ్ళకి కనీసం కడుపునిండా తిండికి, వంటినిండా వస్త్రానికి కూడ డబ్బు చాలదు రెండేళ్ళు నాచ్చి నాచ్చి ప్రకటించిన రెండవ వేతన నిర్ణాయక సంఘపు నివేదిక యిచ్చిందంటూ ఏవీ లేకోగా, వున్నదానికే యెసరు పెట్టేట్టుంది చూస్తే న్యాయమైన హక్కుల కొరకు ఆందోళన చేసేవాళ్ళని బందిఖానాల్లో పెట్టాలనుకుంటుంది మన ప్రభుత్వం మరి దీనికి పరిష్కారమేమిటి? ప్రతిదినం ఎనిమిది గంటలు రెక్కలు విరుచుకు పనిచేసినా, తనకు కనీసం కూడాం గుడ్డకి వాలనంత డబ్బెందుకదొరకదు? అయినా తరతరాలుగా, వ్యాపారులు, తమసేవ కష్టపెట్టుకున్న తరాలంటి వానిని గాళ్ళకు మభపడే హక్కెందుకు? వారకుండా బ్రతుకుతూనూ, తమసేవ చేయగలగటానికి తగ్గంత జీతభత్యాలిస్తే చాలనగా? వారి సుఖజీవనానికి తగ్గంత జీతాలిస్తే, మరీ సోమరులై పోయి తమ క్రింద వానినలుగా పడివుండరని భయమేమో? జీతపోతేలాటి గాళ్లు ఆలిలకుచేసి చస్తేకూడ ఉఘా కి లక్ష్యం లేదేమో? అంతే మరి! ఓమూర్తి చస్తే మరో మూర్తి లేడా, మరో మూర్తి వుండనే వున్నాడుగా గుర్తుస్తాడు తన వెలిగించటానికి తను చచ్చినా కూడా పోస్టాఫీసు పనిచట్టు తగిలిపోదు, అది ఆగిపోకూడదు గూడాను ఈ పోస్టాఫీసు పౌరాణ్యం ప్రభుత్వం సంఘం కొరకేర్పాటు చేసిన అత్యవసర సేవల్లో ఒకటిగా మరి? అయినా ఈ అత్యవసర సేవలో తమ ఆరోగ్యాన్ని బలిచేసి ప్రతిదినం ఎనిమిది గంటల చొప్పున సేవచేసే తరలాంటి పనివాళ్ళకి కనీసం అత్యవసరంగా కావలసినటువంటి కూడు, గుడ్డ విషయంలో ప్రభుత్వ మెందుకు శాలో చించదు?

వర్షపు శబ్దంచేస్తూ పరిసే కుండపోత వర్షం తగ్గలేదు. మూర్తి పూర్తిగా తడిసిపోయ్యేడు, పెద్దగా వుమి కర్రుపాయ్యేట్టు మెరిసే వర్షం కొడచేస్తోంది, ఆ మెరిసిన మెరుపులో నాలిగాసల కాకిడికి నిలువలేక, ఓటిమి నంగీకరించి, వీధి దీపాలు ఆరిపోయినందున అవరించిన అంధకారంలో కూడా ప్రక్కగోడ మీద, ఎర్రరంగుతో వ్రాసిన "కూడు, గుడ్డ" అని యింగ్లీషులో అక్షరాలు ఓ క్షణంపాటు కనుపించాయి మూర్తికి "కూడు, గుడ్డ కనీసం అందరికి అందుబాటులో వుండాలంటే మా రాజకీయ పక్షానికి ఓటువేసి గెలిపించండి" అని తాను ప్రొద్దున చదివిన ఏదో రాజకీయపక్షంవారు వ్రాసిన నినాదమది. మూర్తి గుండె జల్లుమంది. అది తలుచుకుతోనే పరికి, అంటే కూడుగుడ్డ రాజకీయాలన్న మాట తాను ప్రభుత్వోద్యోగి అయివుండి, రాజకీయాలు చర్చించ కూడదు మరి అయినా కూడుగుడ్డల్ని గూర్చి చర్చించడం రాజకీయాలైతే మరి తను, ఈ రాజకీయాలనుండి తప్పుకోలేదని తన అంతరాత్మ ఘోషిస్తోంది

పక్కింటివిన్నిగారు "ఒక్కు పంచిపెట్టరా! మూర్తి! లక్షణంగా తొలిచూలు మాణిక్యంలాంటి మగపిల్లాడ"ని చెప్పటం ఇదిగో పిన్నిగారి స్టేట్‌మెంటుకి కావలసిన ఆధారాలు నిదర్శనాలన్నట్టు, తనగడ్డ వర్షపు నీటిని నిష్పక్షపాతంగా ఓ చుక్కైనా వుంచుకోకుండా రంధ్రాలు పడ్డ పైకప్పు యింటిలో పలికే కార్చుటం కలగ, నిలబడ్డ మోకాలి బంటినీళ్ళకు పైగా, వున్న ఓకదిని ఓ భాగం కాలింతకాలికి, మరోటి ఇతరులకుగానను, రెండుగా చేయటానికి వ్యర్థప్రయత్నమన్నట్టుండే కిట్టనచింకిచాపల కాపైభుజంచి, "శేర" మని ఆ పుట్టిన వంశోద్ధారకుని ఏర్పు దినిపించేంతివరకు, కూడు గుడ్డ రాజకీయాల్లో కొట్టుమిట్టాడే మూర్తి తాను ఇల్లు చేరకున్నట్టు తెలియలేదు, ఇక ఈ మూర్తి ఆలిలో అలుకటించి అంతమైనా, పోస్టాఫీసులో రిజిస్టర్డ పుత్తరాలు డిస్పాంచింగుచేయడానికి మరో చిన్న మూర్తి పుట్టాడన్న సంతోషంలో కారబోయే ఆనందబాష్పాలనట్టిపెట్టకోవాలన్న అత్యాశతోనో, లేక ఇప్పుడే కూడుగుడ్డకి కక్కూర్తిపడుతూంటే ఈ కొత్తగా పుట్టుకొచ్చిన మూడోకోటి నెలా పోషించడానా అన్న నిరాశతోనో కురెందుకోగాని "నిజంగానా? పిన్నిగారా"ంటూ మూర్తి గట్టిగా కళ్ళు మూసుకున్న